క్లుప్తంగా

ముమ్మరంగా వాహనాల తనిఖీ

ఎల్కతుర్తి: వరంగల్ సీపీ ఏవీ రంగనాథ్ ఆదేశాల మేరకు మంగళవారం మండల కేంద్రంలోని హన్మకొండ–కరీంనగర్ ప్రధాన రహదారిపై ఎస్సై జక్కుల పరమేష్ వాహనాల తనిఖీ చేపట్టారు. సరైన పత్రాలు లేని వాహనాదారులు 30 మందికి చలాన్ విధించినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ వాహనాలు నడిపేటప్పుడు వాహనాదారులు తప్పనిసరిగా వాహనాలకు సంబంధించిన అన్ని పత్రాలను వెంట ఉంచుకోవాలని సూచించారు. తప్పనిసరిగా హెల్మెంట్ ధరించాలని సూచించారు. నంబర్‌ప్లేట్ లేకుండా వాహనం నడిపితే చర్యలు తీసుకుంటామన్నారు. నిబంధనలు ఉల్లంగిస్తే ఎంతటి వారైనా సరే ఉపేక్షించేది లేదన్నారు. తనిఖీలో పోలీస్ సిబ్బంది కృష్ణమోహన్, నిరంజన్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

అంబులెన్స్ సౌకర్యం కల్పించాలి



శాయంపేట : మండల కేంద్రానికి అంబులెన్స్ సౌకర్యం కల్పించాలని అంబేడ్కర్ విద్యార్థి సమాఖ్య హన్మకొండ జిల్లా కన్వీనర్ నాగుల పవన్‌కల్యాణ్ , బహుజన సంక్షేమ సంఘం అధ్యక్షుడు మొగ్గం సుమన్ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం బాధ్యులు ప్రతాప్, కొంగర విజయ్, ప్రసాద్, సతీష్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

చెరువు మట్టితో భూసారం పెంపు

శాయంపేట : వ్యవసాయ భూముల్లో చెరువు మట్టిని రైతులు పోసుకోవడంతో భూముల్లో భూసారం పెరిగి అధిక దిగుబడులు సాధించవచ్చని మారి సంస్థ ఫీల్డ్ ఫెసిలిటర్ కల్పన అన్నారు. మండలంలోని సూరంపేటలో ఉపాధి హామీ పథకంలో భాగంగా చెరువు పూటిక తీసుకున్న కూలీలు, రైతులకు అవగాహన సదస్సును నిర్వహించారు. కార్యక్రమంలో రైతులు రవీందర్, ఎల్లారెడ్డి, సంపత్ రెడ్డి, రాజీరెడ్డి, సమ్మయ్య, కృష్ణమూర్తి, సాంబయ్య, కుమారస్వామి పాల్గొన్నారు.

పోగొట్టుకున్న మొబైల్ అప్పగింత



శాయంపేట : పోగొట్టుకున్న మొబైల్ ఫోన్‌ను బాధితుడికి అప్పగించిన సంఘటన సోమవారం చోటుచేసుకుందని సీఐ శ్రీనివాసరావు, ఎస్సై వీరభద్రరావు తెలిపారు. గత నెల 17న ఆత్మకూర్ మండలం కామారం గ్రామానికి చెందిన భరత్‌కుమార్ శాయంపేట మండలం కాట్రపల్లికి పెళ్లికి రాగా ఆ వివాహంలో మొబైల్ ఫోన్ పోగొట్టుకున్నాడు. వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా సీఈఐఆర్ అప్లికేషన్ ద్వారా ఫోన్ ట్రేస్ చేసి పట్టుకొని బాధితుడికి అప్పగించినట్లు తెలిపారు. సీఐ, ఎస్సై, సిబ్బందికి బాధితుడు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపాడు.

మద్యం సేవించి వాహనం నడిపితే చర్యలు

ఐనవోలు: మద్యం తాగి వాహనం నడిపితే జరిమానా వేసి కోర్టుకు పంపిస్తామని ఎస్సై గుగులోతు వెంకన్న స్పష్టం చేశారు. మంగళవారం సాయంత్రం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వరంగల్ కమిషనర్ ఆదేశాల మేరకు మండల వ్యాప్తంగా వారం రోజుల పాటు పోలీసుల స్పెషల్ డ్రైవ్ తనిఖీలు ఉంటాయని తెలిపారు. లైసెన్సు లేకుండా వాహనాలు నడుపడం, ట్రిపుల్ రైడింగ్ చేయడం నేరమన్నారు. మైనర్లకు వాహనాలు ఇచ్చిన వారిని నడిపిన వారిపై కఠిన చర్యలు ఉంటాయన్నారు. వాహనాలు నడిపేటప్పుడు నిబంధనలు పాటించాలన్నారు. వాహనాలపై ఏమైనా పాత చలాన్లు ఉంటే కట్టి సహకరించాలని కోరారు.

మైనారిటీ గురుకుల విద్యార్థినికి రాష్ట్రస్థాయి ర్యాంకు

న్యూశాయంపేట : ఇటీవల ప్రకటించిన ఇంటర్ ఫలితాల్లో వరంగల్ శంభునిపేట దూపకుంట రోడ్‌లోని వరంగల్(జి)2, విద్యార్థిని నాజీయాసుల్తానా (ఎంఈసీ ఫస్టియర్) అత్యంత ప్రతిభ కనబరిచి 484 మార్కులతో రాష్ట్రస్థాయి రెండవ ర్యాంకు సాధించినట్లు ప్రిన్సిపాల్ శ్రీపాల తెలిపారు. అలాగే సెకండియర్ ఫలితాల్లో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న మైనారిటీ గురుకులాల్లో ద్వితీయ స్థానం పొందిందన్నారు. పది ఫలితాల్లో కే.సాత్విక 10/10 జీపీఏ సాధించి వరంగల్ జిల్లాల్లోనే మొదటి స్థానంలో నిలిచిందన్నారు. గురుకులంలో 5, 6, 7, 8, ఇంటర్ మొ దటి ఫస్టియర్‌లో (ఎంఈసీ, సీఈసీ)గ్రూపుల్లో అడ్మిషన్లు జరుగుతున్నాయని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పాటించాలి



కన్నూరులో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

కమలాపూర్: డెంగీ వ్యాధి నివారణకు ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలని వైద్యాధికారి డాక్టర్ రేణుక సూచించారు. జాతీయ డెంగ్యూ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని ఉప్పల్ పీహెచ్‌సీ పరిధిలోని కన్నూరులో మంగళవారం కీటక జనిత వ్యాధుల నియంత్రణ, అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దోమలు పుట్టకుండా, కుట్టకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. మురుగు కాలువల్లో ఎప్పుడు నీరు పారేటట్లుగా చూసుకోవాలని, ఒక వేళ నీరు నిల్వ ఉన్నట్‌లైతే కొరోసిన్, ఆయిల్ బాల్స్ వేసి చల్లాలన్నారు. అనంతరం ప్రత్యేక వైద్యశిబిరం నిర్వహించి 52 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో హెల్త్ సూపర్‌వైజర్ కనుకలక్ష్మి, ఏఎన్‌ఎంలు ఇందిరా ప్రియదర్శిని, రజిత, హెల్త్ అసిస్టెంట్ ప్రభాకర్, ఆశ కార్యకర్తలు కృష్ణవేణి, మంజుల, సరిత, అంగన్‌వాడీ టీచర్ కవిత, గ్రామస్తులు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి



శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న పల్లెపాడు దామోదర్

నడికూడ : ఆహార పదార్థాల తయారీలో, ఫుడ్ ప్రాసెసింగ్‌లో నైపుణ్యం పెంచుకొని ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని సర్వోదయా యూత్ ఆర్గనైజేషన్ కార్యదర్శి డాక్టర్ పల్లెపాడు దామోదర్ అన్నారు.మంగళవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో సర్వోదయా యూత్ ఆర్గనైజేషన్, నాబార్డ్ ఆధ్వర్యంలో మహిళలకు జీవనోపాధి, వ్యాపార సంస్థల అభివృద్ధి శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా దామోదర్ మాట్లాడుతూ ఔత్సాహిక మహిళలకు 15 రోజుల పాటు శిక్షణ కార్యక్రమం ఉంటుందన్నారు. శిక్షణ అనంతరం బ్యాంకుల నుంచి ఋణం పొందే అవకాశం ఉందన్నారు. ,గ్రామీణ ప్రాంత మహిళ సాధికారత కోసం సర్వోదయ సంస్థ ఎంతో కృషి చేస్తుందన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ ట్రైనర్ షరీఫా మాట్లాడుతూ పచ్చళ్లు, ఆహార ఉత్పత్తుల తయారీలో మెలకువలు, నాణ్యత గురించి వివరించారు. కార్యక్రమంలో ఎంపీపీ మచ్చ అనసూర్య, జెడ్పీటీసీ కోడెపాక సుమలత, సర్పంచ్ ఊర రవీందర్ రావు, సర్వోదయా ప్రతినిధులు చాపర్తి రవీందర్, కవిరాజ్, ఇందిర, శ్రీలత, రాధ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి గింజనూ కొనుగోలు చేయాలి



మాట్లాడుతున్న గండ్ర సత్యనారాయణరావు

శాయంపేట : ఆరుగాలం కష్టపడి రైతులు పండించిన ప్రతి గింజనూ రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని పాలకులు చెబుతున్నా ఆచరణలో సాధ్యం కావడంలేదని టీపీసీసీ సభ్యులు, భూపాలపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ గండ్ర సత్యనారాయణరావు అన్నారు. మండల కేంద్రంలోని మక్కల కొనుగోలు కేంద్రంలో నిల్వ ఉన్న మక్కలను కాంగ్రెస్ ఆధ్వర్యంలో సందర్శించారు. అనంతరం రైతులు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అకాల వర్షాలతో తడిసిన ధాన్యాన్ని కూడా రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు చిందం రవి, నిమ్మల రమేష్, నాగేశ్వర్‌రావు, రవిపాల్, మార్కండేయ, పత్తి శ్రీను, ప్రపంచరెడ్డి, రాజు, రాజేందర్, చిరంజీవి, శివాజీ, కట్టయ్య, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

అందరికీ కాంగ్రెస్ అండ

అందరికీ కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని టీపీసీసీ సభ్యులు, భూపాలపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీ గండ్ర సత్యనారాయణరావు అన్నారు. మండలంలోని కొత్తగట్టు సింగారం గ్రామానికి చెందిన కూకుడి సత్యనారాయణ, కొప్పుల గ్రామానికి చెందిన వంగాల విజేందర్‌రెడ్డిలు ప్రమాదవశాత్తు చనిపోయారు. ప్రమాదవశాత్తు చనిపోయిన వారి కుటుంబ సభ్యులకు రూ.2లక్షల చొప్పున చెక్కులను అందించారు. ఆయన వెంట నాయకులు చిందం, రవి, నిమ్మల రమేష్, నాగేశ్వర్‌రావు, రవిపాల్, మార్కండేయ, పత్తి శ్రీను, ప్రపంచ రెడ్డి, రాజు, రాజేందర్, చిరంజీవి, శివాజీ, కట్టయ్య, శంకర్ తదితరులు ఉన్నారు.

చట్టాలపై అవగాహన అవసరం



మహిళలకు సఖి సేవలపై అవగాహన కల్పిస్తున్న శ్రీదేవి, అనిత

ఎల్కతుర్తి: ప్రతి ఒక్క మహిళ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సఖీ సెంటర్ లీగల్ కౌన్సిలర్ శ్రీదేవి, కేస్ వర్కర్ అనీత అన్నారు. మంగళవారం మండలంలోని బావుపేటలో మహిళలకు సఖీ సేవలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్, మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సఖీ వన్ స్టాప్ సెంటర్ నిర్వహించబడుతుందని వివరించారు. ఇందులో ఐదురకాల సేవలు కౌన్సిలింగ్ సహాయం, వైద్య సహాయం, న్యాయ సహాయం, పోలీస్ సహాయం, తాత్కాలిక వసతి సేవలు ఉంటాయని వెల్లడించారు. అలాగే గృహహింస, వరకట్న వేధింపులు, పనిచేసే చోట వేధింపులు ఉన్నట్‌లైతే సఖీ వన్‌స్టాప్ సెంటర్ నెంబర్ 08702452112కి కాల్ చేయడం ద్వారా తక్షణ రక్షణ సహాయం, కౌన్సిలింగ్ చేయడం జరుగుతుందని వివరించారు. సమావేశంలో గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

వేలేరులో బొడ్రాయి తిరుగు పండుగ



పూజలో పాల్గొన్న సద్దాంహుస్సేన్

ధర్మసాగర్(వేలేరు): వేలేరులో గ్రామ పంచాయితీ పాలకవర్గం ఆధ్వర్యంలో బొడ్రాయి తిరుగు పండుగ, పూజా, యాగం మంగళవారం ఘనంగా నిర్వహించారు. గ్రామంలో బొడ్రాయి ప్రతిష్ఠాపన చేసి ఐదేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా వేద బ్రాహ్మణుల చేత ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని మహిళలు ఉదయం నుంచే బిందెలతో నీటిని తెచ్చి బొడ్రాయిపై పోసి పూజలు చేశారు. వేడుకల్లో ఉపసర్పంచ్ సద్దాం హుస్సేన్, ఎంపీటీసీలు ఇట్టబోయిన సంధ్య భూపతిరాజు, బత్తుల జ్యోతి నిరంజన్, గ్రామ పెద్దలు గొరిశెట్టి వెంకటేశ్వర్లు, మాడిశెట్టి సంపత్, పిన్నింటి తిరుపతిరెడ్డి, అయిత రవీందర్, గుండు బిక్షపతి, సుంకరి పాపిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పెంచిన కూలి రేట్లను వెంటనే అందించాలి



మాట్లాడుతున్న వంగర సాంబయ్య

శాయంపేట : చేనేత జౌళిశాఖ మంత్రి చేనేత కూలి రేట్లను పెంచి రెండు నెలలు కావస్తున్నా స్థానిక చేనేత పారిశ్రామిక సంఘం పాలకవర్గం అమలు చేయడంలేదని తక్షణమే కూలీ రేట్లను అందించాలని తెలంగాణ కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా హన్మకొండ జిల్లా కార్యదర్శి వంగర సాంబయ్య అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేనేత కార్మికులు ఎంతో శ్రమకోర్చి నాణ్యమైన టవల్స్, బెడ్‌షీట్స్, లుంగీలు, షట్టింగ్ ఇతర అనేక రకాల చేనేత బట్టలు తయారుచేస్తున్నారన్నారు. కార్యక్రమంలో పూల ఆయిల్ మల్లు, గడ్డం వెంకటేశ్వర్లు, బాసాని నవీన్, పనాటి రాంబాబు, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మైనర్లు డ్రైవింగ్ చేయొద్దు

- వాహనానికి నంబర్ ప్లేటు తప్పనిసరి
- హెల్మెట్ లేకుంటే జరిమానా తప్పదు
- ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ బాబులాల్



సమావేశంలో మాట్లాడుతున్న సీఐ బాబులాల్

మామునూరు: వాహనాలను మైనర్లు డ్రైవ్ చేయొద్దని..నిబంధనలను దిక్కరించి డ్రైవ్ చేస్తే చట్టరీత్యా చర్యలు తప్పవని మట్టెవాడ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ బాబులాల్ హెచ్చరించారు. మంగళవారం ఖిలావరంగల్ మండలం మామునూరులోని పోలీస్ శిక్షణ కళాశాల ప్రాంగణంలో ఎన్‌సీసీ 10టీ బాలికల బెటాలియన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో మట్టెవాడ ట్రిఫిక్ పోలీసుల నేతృత్వంలో 411 మంది ఎన్‌సీసీ క్యాడెట్స్‌కు ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా సీఐ బాబులాల్ హాజరై మాట్లాడుతూ వాహనాలకు తప్పనిసరిగా నంబర్ ప్లేట్ ఉండాలని, హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు. వాహనం వెంట సరైన ధ్రువీకరణ పత్రాలు ఉండాలని సూచించారు. ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ వాహనాన్ని నడపాలని, హెల్మెట్ ధరించి ప్రయాణం చేయాలని, మద్యం తాగి వాహనాలను డ్రైవ్ చేయొద్దని, లేకుంటే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. అనంతరం ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ఎన్‌సీసీ అధికారులు రాజేష్ కౌశిక్, మేజర్ రేవతి, ప్రభాకర్, సీనియర్ సుబేదార్ చేతన్ మాన్‌దాస్, బాల ఒబయ్య, క్యాడెట్లు పాల్గొన్నారు.

నంబర్‌ప్లేట్‌లేని వాహనాలు సీజ్

రామన్నపేట : నంబర్ ప్లేట్ లేకుండా, నంబర్ ట్యాంపరింగ్ చేస్తూ ద్విచక్రవాహనాలను నడుపుతున్న ఆరుగురిపై కేసు నమోదు చేసినట్లు ఇంతేజార్‌గంజ్ ఇన్‌స్పెక్టర్ మల్లేశ్ తెలిపారు. మంగళవారం మధ్యాహ్నం వరంగల్ అండర్ బ్రిడ్జి వద్ద వాహనాలు తనిఖీ చేస్తున్న క్రమంలో కనుకుంట్ల మురళీ, గూడూరు సంతోష్, సాంబరాజు కుమార్‌తో మరో ముగ్గురు నంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడుపుతున్న విషయాన్ని గుర్తించి చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు.

గ్రామీణ క్రీడాకారులకు ప్రోత్సాహం అవసరం

- పరకాల ఏసీపీ శివరామయ్య



పరకాల : మాట్లాడుతున్న పరకాల ఏసీపీ శివరామయ్య



ఐనవోలు :టాస్ వేసి క్రీడలను ప్రారంభిస్తున్న ఎంపీపీ మార్నేని మధుమతి



ఆత్మకూరు :కబడ్డీ పోటీలు ప్రారంభిస్తున్న తహసీల్దార్ సురేష్‌కుమార్ , ఎంపీడీఓ శ్రీనివాస్‌రెడ్డి

పరకాల: గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించాలనే ఆలోచనతో ప్రభుత్వం నిర్వహిస్తున్న వేసవి క్రీడల్లో (సీఎం కప్) యువకులు మంచి ప్రతిభ కనబర్చాలని పరకాల ఏసీపీ జూపల్లి శివరామయ్య పిలుపునిచ్చారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం నిర్వహించిన సీఎం కప్ క్రీడలను ఆయన ప్రారంభించారు. ఎంపీపీ టి.స్వర్ణలత అధ్యక్షతన జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ క్రీడాకారులను మరింత ప్రోత్సహించాలనే సంకల్పంతో ప్రభుత్వం నిర్వహిస్తున్న సీఎం కప్‌లో పాల్గొనే వారంత తప్పకుండా రాణిస్తారని ఆశిస్తున్నట్లు తెలిపారు. క్రీడల్లో గెలుపు, ఓటములు సహజమనే విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ టి.శేషాంజన్‌స్వామి, తహసీల్దార్ జగన్మోహన్ రెడ్డి, ఎంపీడీఓ, సీఐ కిషన్, కౌన్సిలర్ కొలనుపాక భద్రయ్య, ఎంఈఓ రమాదేవి, హెచ్‌ఎం మాధవి తదితరులు పాల్గొన్నారు.

నడికూడ : గ్రామాల్లోని యువతలోని ప్రతిభను వెలికితీసేందుకు క్రీడలు దోహదపడుతాయని పరకాల ఏసీపీ జూపల్లి శివరామయ్య అన్నారు. ఎంపీడీఓ కార్యాలయం ఎదురుగా ఉన్న తెలంగాణ క్రీడా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సీఎం కప్ క్రీడా పోటీలను మంగళవారం ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి. క్రీడలతో ఉపాధి అవకాశాలు కూడా లభిస్తాయని అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ మచ్చ అనసూర్య, జెడ్పీటీసీ కోడెపాక సుమలత, తహసీల్దార్ మహేందర్, ఎంపీడీఓ రాజేంద్ర ప్రసాద్, ఎంపీవో అఫ్జల్ పరకాల సిఐ పుల్యాల కిషన్, ఎస్సై సబ్బాని శివకృష్ణ,సర్పంచ్‌లు, తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

ఐనవోలు: క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు శారీరక ధృడత్వం పెరుగుతుందని ఎంపీపీ మార్నేని మధుమతి అన్నారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ పాఠశాల ఆవరణలో సీఎం కప్‌కు సంబంధించిన ఆటల పోటీలను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మధుమతి మాట్లాడుతూ మండల వ్యాప్తంగా వాలీబాల్‌కు 8 టీంలు పాల్గొనగా పంథిని, వెంకటాపూర్ టీంలు ఫైనల్‌కు చేరినట్లు తెలిపారు. కబడ్డీ విభాగంలో 4 టీంలు పాల్గొన్నాయని చెప్పారు. బుధవారం అన్ని విభాగాల ఆటలకు ఫైనల్స్ నిర్వహించి ఉత్తమ ప్రదర్శన కనబరిచిన టీం, సభ్యులకు ప్రశంసా పత్రాలు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ గజ్జెల శ్రీరాములు, తహసీల్దార్ బొనగాని రాజేశ్, ఎంపీడీఓ వెంకటరమణ, ఎస్సై గుగులోతు వెంకన్న, జెడ్పీ కో ఆప్షన్ సభ్యుడు ఉస్మాన్ అలీ, వైస్ ఎంపీపీ తంపుల మోహన్, స్థానిక సర్పంచ్ జన్ను కుమారస్వామి, ఎంపీటీసీ కొత్తూరి కల్పన, తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న క్రీడలు

ఎల్కతుర్తి: భీమదేవరపల్లి మండలంతో పాటు ఎల్క తుర్తిలోని కార్మెల్ కాన్వెంట్ పాఠశాల ప్రాంగణంలో కొనసాగుతున్న సీఎం కప్ క్రీడాపోటీలు మంగళవారం రెండో రోజుకు చేరుకున్నాయి. ఎల్కతుర్తిలో కబడ్డీ క్రీడాపోటీలు నిర్వహించినట్లు పీఈటీలు బాలమురళీకృష్ణ తెలిపారు. పోటీల్లో గోపాల్‌పూర్, ఎల్కతుర్తి జట్లు గెలుపొందాయని తెలిపారు. భీమదేవరపల్లిలో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ నిర్వహించగా కబడ్డీలో భీమదేవరపల్లి, ముల్కనూర్ జట్లు గెలుపొందగా ఖోఖో భీమదేవరపల్లి, కొప్పూర్, వాలీబాల్ భీమదేరపల్లి. కొప్పూర్ జట్లు గెలుపొందినట్లు ఎంఈఓ వెంకటేశ్వర్లు తెలిపారు.

ముగిసిన సీఎం కప్ క్రీడలు

శాయంపేట : మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర పాఠశాల మైదానంలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణంలో జరిగిన సీఎం కప్ మండల స్థాయి క్రీడలు మంగళవారంతో ముగిసినట్లు, క్రీడల కన్వీనర్, ఎంపీడీఓ ఆమంచ కృష్ణమూర్తి తెలిపారు. క్రీడల్లో వాలీబాల్ టోర్నమెంట్‌లో 6 టీములు పోటీ పడగా మైలారం టీం ప్రథమ శ్రేణిలో నిలిచిందన్నారు. కబడ్డీలో 7 టీమ్‌లు పోటీ పడగా శాయంపేట ప్రథమ స్థానంలో నిలిచింది. రన్నింగ్ 100 మీటర్ల పందెంలో బాలికల విభాగంలో టి.శ్వేత, బాలుర విభాగంలో కొలగాని రమేష్ ప్రథమ శ్రేణిలో నిలిచారు. ఖోఖోలో 4టీంలు పోటీ పడగా శాయంపేట టీం ప్రథమ శ్రేణిలో నిలిచిందన్నారు. మండల స్థాయి ప్రథమ శ్రేణిలో నిలిచిన టీములను జిల్లా స్థాయిలో జరిగే టోర్నమెంట్‌లకు పంపించనున్నట్లు ఎంపీడీఓ తెలిపారు. విజేతలను సర్పంచ్ కందగట్ల రవి అభినందించారు. ఈక్రీడల్లో పంచాయతీ కార్యదర్శి మడికొండ రత్నాకర్, పీఈటీలు, క్రీడాకారులు తదితులు పాల్గొన్నారు.

గెలుపోటములు సమానంగా స్వీకరించాలి

దామెర: గెలుపు, ఓటములను సమానంగా స్వీకరించాలని ఎస్సై ముత్యం రాజేందర్ సూచించారు. మండల కేంద్రంలో నిర్వహిస్తున్న సీఎం కప్ వాలీబాల్ ఫైనల్ మ్యాచ్‌ను మంగళవారం క్రీడాకారులతో కలిసి ఆడారు. అనంతరం ఎస్సై మాట్లాడుతూ క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని కలిగి ఉండాలని తెలిపారు. ఉత్తమ ప్రతిభను కనబర్చి రాష్ట్రస్థాయిలో సీఎం కప్‌ను గెలుచుకొని రావాలని కాంక్షించారు. కార్యక్రమంలో పీఈటీ కమలాకర్, క్రీడాకారులు తదితరులు ఉన్నారు.

యువత చెడు అలవాట్లకు పాల్పడొద్దు

ఆత్మకూరు : యువత చెడు అలవాట్లకు పాల్పడవద్దని, ప్రతి రోజు గ్రామాల్లోని క్రీడాప్రాంగణంలో ఆటలు ఆడాలని తహసీల్దార్ సురేష్‌కుమార్, ఎంపీడీఓ శ్రీనివాస్‌రెడ్డి, సీఐ కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడలను మంగళవారం వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆటలు ఆడటం వల్ల శారీరక అభివృద్ధితో పాటు, స్పోర్ట్స్ కోటాలో ప్రభుత్వ ఉద్యోగాలు పొందవచ్చన్నారు. మండల స్థాయి విజేతలకు బహుమతులు, సర్టిఫికెట్ల ప్రదానోత్సవం బుధవారం ఉదయం స్థానిక జెడ్పీహెచ్‌ఎస్‌లో జరుగుతుందని సీఎం కప్ కన్వీనర్ ఎం.శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఆటలు ఆడేవారికి గ్రామ పంచాయతీల ద్వారా ప్రోత్సాహం అందిస్తామని ఎంపీఓ సి.చేతన్‌రెడ్డి అన్నారు. కార్యక్రమంలో ఎస్సై ప్రసాద్, పీడీ గ్రేస్, పీఈటీలు శ్రీధర్, కిషన్, పంచాయతీ కార్యదర్శులు యాదగిరి, రాజేందర్ పాల్గొన్నారు.



భీమదేవరపల్లిలో కబడ్డీ ఆడుతున్న మహిళా జట్టు



శాయంపేట : విజేతలను అభినందిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు



దామెర : వాలీబాల్ ఆడుతున్న ఎస్సై ముత్యం రాజేందర్

విద్యార్థినులకు సైకిళ్ల పంపిణీ

హసన్‌పర్తి : ఇంటర్ పరీక్షల్లో అత్యుత్తమ మార్కులు సాధించిన స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేశారు. దూప ఫౌండేషన్ అధ్యక్షుడు చల్లా అమరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ఫౌండేషన్ గౌరవ అధ్యక్షుడు కొమ్మిడి శ్రీనివాస్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ లక్ష్యాన్ని ఎంచుకుని కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివే విద్యార్థులు రాకపోకలకు ఇబ్బందులు కలుగకుండా ఉండేందుకు ఫౌండేషన్ సైకిళ్లు పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. అధ్యక్షుడు చల్లా అమరేందర్‌రెడ్డి మాట్లాడుతూ నిరుపేదల విద్యార్థులకు దూప ఫౌండేషన్ అండగా ఉంటుందన్నారు.

గుడిసెవాసులకు పట్టాలు ఇవ్వాలి



మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి రంగయ్య

కాశిబుగ్గ : ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకుని నివాసం ఉంటున్న వారందరికీ పట్టాలు ఇచ్చి ఇండ్లు కట్టించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి సీహెచ్.రంగయ్య డిమాండ్ చేశారు. మంగళవారం ఏసీరెడ్డినగర్ రఘునాథభవన్‌లో సీపీఎం నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖిలావరంగల్ మండల పరిధిలో ఉన్న ఏసీరెడ్డినగర్, మైసయ్యనగర్, రామసురేందర్‌నగర్, జ్యోతిబసునగర్‌లలో పేదలు గత కొన్నేళ్లుగా ప్రభుత్వ భూములలో గుడిసెలు వేసుకుని నివాసం ఉంటున్నారన్నారు. సీపీఎం కార్యకర్తలను బీఆర్‌ఎస్‌లో చేర్చుకున్న క్రమంలో గుడిసె వాసులందరికీ 3 రోజుల్లో పట్టాలు పంపిణీ చేస్తామని ప్రభుత్వం వాగ్దానం చేసిందన్నారు. ఎనిమిదేండ్లు కావస్తున్న వాటిపై అతిగతీ లేదన్నారు. సీపీఎం నాయకులు నలిగంటి రత్నమాల, వి.దుర్గయ్య, ఆవుల ఉదయ్, వెంకటేశ్వర్లు, వేణు, రాధమ్మ పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ నాయకుడి జన్మదిన వేడుకలు



కేక్ కట్ చేస్తున్న నాయకులు

కమలాపూర్ : మండలంలోని ఉప్పల్ గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త, బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు స్వర్గం రవి జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి గ్రామస్తులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. మంగళవారం రవి స్వగృహం వద్ద సర్పంచ్ ఎర్రబెల్లి దేవేందర్‌రావు ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు ఎర్రబెల్లి సంపత్‌రావు, తూర్పాటి అరుణ క్రాంతి, మండల కో ఆప్షన్ సభ్యుడు చోటమియా, బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు మొండెద్దుల రాజమౌళి, మాజీ జెడ్పీటీసీ మారపెల్లి నవీన్, మాజీ సర్పంచ్ మొండయ్య పాల్గొన్నారు.